# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# గొప్ప బోధకుడైన యేసు




వ్రాసిన వారు: Edward Hughes
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
వివరించిన వారు: Byron Unger; Lazarus
దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.


కథ 42 నుండ 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


తెలుగు

Telugu



యేసులాంటి గొప్ప బోధకుడు ఎవరూ లేరు. జనసమూహములు ఆయన బోధను విన్నారు.

1



వారు కరుణను, మంచిని, దయను చూపించాలని ద్వేషించకూడదని మరియు బాధపెట్టకూడదని అప్పుడు మాత్రమే దేవుడు వారి విషయమై జాగ్రత్త వహిస్తాడని బోధించాడు.

2


యేసు వారికి అనేక విషయాలు బోధించాడు. క్రొవ్వొత్తి ఇంటికి వెలిగిచ్చునట్లుగా దేవుని పిల్లలు లోకమునకు వెలుగుగా ఉన్నారని ఆయన బోధించాడు. చీకటిలో క్రొవ్వొత్తి ఎంత వెలుతురును ఇస్తుందోకదా!
3


"కంటికి కన్ను, పంటికి పన్ను" అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! "మీరైతే శత్రువులను ప్రేమించండి, అందరి యెడల దయను, క్షమాగుణమును చూపండి" అని యేసు వారికి బోధించాడు.
4


యేసు దినములలో కొందరు తామే గొప్ప పరిశుద్ధులము అన్నట్టుగా నటించేవారు. వారు కొంతమంది బిక్షగాళ్ళకు కొంత దానము చేసి తాము చేసిన దానిని అందరూ తెలుసుకోవాలని బూర ఊదించుకొనేవారు.
5


కాని యేసు "మీరు దానము చేసినపుడు రహస్యముగా చేయండి" అని బోధించాడు.
6


యేసు ప్రార్థన గురించి కూడా అలాగే బోధించాడు. కొందరు దేవునిమెప్పునుగాక మనుష్యుల మెప్పును పొందుటకై వీధులలో ప్రార్థించేవారు. యేసు వారిని వేషధారులని పిలిచాడు.
7


యేసు తరచుగా ప్రకృతిని చూపిస్తూ బోధించేవాడు.
8

ఉదాహరణకు ఆకాశ పక్షుల గురించి మాట్లాడుతూ “మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు, మీరు చింతించవద్దు, ఆయన మిమ్మలను కూడా పోషిస్తాడు” అని వారికి బోధించాడు.



9

“సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము ఈ పువ్వులలో ఒకదానివలె అలంకరింపబడలేదు. అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించిన యెడల, మనకు మరి నిశ్చయముగా వస్త్రములనిచ్చును” అని యేసు వారికి బోధించాడు.



10

అలాగే వారు సమస్తమును అనుగ్రహించు దేవునిపై నమ్మకముంచాలని వారితో చెప్పాడు.



11

ఒకసారి యేసు బోధిస్తూ నీ సహోదరునికి తీర్పుతీర్చడం “నీ కంటిలో నున్న దూలమును తీసివేయక ఎదుటివాని కంటిలో నలుసును తీయడంలా ఉంటుందని చెప్పాడు.”



12

బహుశా ఈ విషయం అర్థంగాక ప్రజలు నవ్వుకొనిఉంటారు. కాని యేసు చెప్పిన మాటలను వారు ఆలోచించాలి.



13



సహాయంకొరకు దేవుని ప్రార్థించమని యేసు బోధించాడు. పిల్లలు తమ తండ్రులను రొట్టెలడిగితే రాళ్ళను ఇవ్వరు, మంచివాటినే ఇస్తారు. అలాగే పరలోకపు తండ్రికూడా తనను అడుగు తన పిల్లలకు శ్రేష్ఠమైన వాటినే ఇస్తాడు.

14

యేసు అబద్ధబోధకులను గూర్చి ఇలా అన్నాడు. “వారు గొఱ్ఱె చర్మం కప్పుకున్న తోడేలు లాంటివారు.” వారి ఫలముల వలన మీరు వారిని తెలుసుకొంటారు.



15

దేవుని మాటకు విధేయత చూపువారిని యేసు బండమీద కట్టబడిన ఇంటితో పోల్చాడు. వరదలు వచ్చినప్పుడు ఆ ఇల్లు కూలిపోదు.



16

బుద్ధిహీనుడు తన ఇంటిని ఇసుక మీద కట్టాడు. వరదలు వచ్చినప్పుడు పునాది సరిగా లేనందున ఆ ఇల్లు కూలిపోయింది. దేవునికి విధేయత చూపనివారి జీవితం అలాగే ఉంటుందని యేసు బోధించాడు.



17

జనసమూహములు యేసు బోధకు ఆశ్చర్యపడ్డాయి. అలాంటి సంగతులను వారు ఎన్నడూ చూచియుండలేదు. దేవుని వాక్యమును వినడం మాత్రమే సరిపోదు, కాని ప్రతిదినం ఆవాక్యం ప్రకారం జీవించాలని వారికి తెలుసు.



18

గొప్ప బోధకుడైన యేసు

ఈ కథను మనము బైబిలులో

మత్తయి **5-7**, లూకా **6** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్నున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!